RNI:TS-28-0030298

# తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 241 బుధవారం, సెప్టెంబర్ 16, 2026 , పేజీలు - 06 వెల : 3/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

### పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనతోనే

## ఏఐసీసీ చర్య తీసుకుందని వెల్లడి





**హైదరాబాద్, సెప్టెంబర్ 15:**

కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం బాధాకరమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్దేశించిన హద్దులు దాటితే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఇటీవలి పరిణామాలపై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తనకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు.“పార్టీ క్రమశిక్షణే అత్యంత ప్రధానం. ఏఐసీసీ నిర్దేశించిన హద్దులు, పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు” అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గత వేదికలపై చర్చించుకోవాలని సూచించారు. విషయాలను బహిరంగంగా మాట్లాడి క్రమశిక్షణ ఉల్లంఘిస్తే అధిష్టానం ఉపేక్షించదని స్పష్టం చేశారు.రేవంత్‌రెడ్డితో కలిసి ప్రజా సంక్షేమం విస్తరణ, తెలంగాణలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. తమ మధ్య గ్యాప్ ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరారు.కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతోనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తలకు సైతం పార్టీలో కీలక పదవులు దక్కుతున్నాయని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.

### ‘ఆ భవనాల పునరుద్ధరణకు సాయం చేయండి’

# ప్రిన్స్ ఆగా ఖాన్‌ను కోరిన సీఎం

- ‘ఆ భవనాల పునరుద్ధరణకు సాయం చేయండి’ : ప్రిన్స్ ఆగా ఖాన్?-5ను కోరిన సీఎం
- ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.
- వీరి ఆధ్వర్వంలోనే మండలి భవనం పునరుద్ధరించినట్లు వివరించారు.
- సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణకు సాయం కోరుతున్నట్లు చెప్పారు.



**హైదరాబాద్, సెప్టెంబర్ 15:**

అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. (మంగళవారం) తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ‘మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగా ఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. అగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే మా శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నాం. అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది’ అని తెలిపారు. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపారుఉస్మానియా ఆసువత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని సీఎం అన్నారు. ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసువత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నామని చెప్పారు. మూసీ నదిని నైట్ ఎకానమీ కోసం తీర్చిదిద్దుతామని వెల్లడించారు. తప్పకుండా గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 100కు పైగా దేశాల ప్రతినిధులు ఈ సమ్మిట్‌కు హాజరుపుతారన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని.. నెట్-జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ ఉండబోతుందని అన్నారు. ఎయిర్‌పోర్టుకు 20 నిమిషాల దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామన్నారు. సింగపూర్‌కు చెందిన కంపెనీ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ లాంటి సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభించాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### ఏపీలో పురపాలక ఎన్నికల నిర్వహణపై

# ఈసీ ఫోకస్




**విజయవాడ:**ఏపీలో పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ప్రక్రియ వేగవంతమైంది. ఇందులో భాగంగా మరో 12 నగరపాలక సంస్థలు, 29 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు రెండు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఫారం-1 నోటీసుతో పాటు వార్డుల వారీ ఫొటో ఓటర్ల జాబితాలను ఈనెల 22న ప్రకటించాలని తెలిపారు. 2026 జనవరి 1ని అర్హత తేదీగా పరిగణించి, తాజా అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా రూపకల్పన చేయాలని సూచించారు.మొత్తం 17 నగర పాలక సంస్థలకు గాను విజయనగరం కార్పొరేషన్‌లో వార్డుల పునర్విభజన ప్రక్రియ ముందుగా పూర్తి కావడంతో అక్కడ సెప్టెంబర్ 3 నాటికే ఓటర్ల జాబితా ప్రచురణ పూర్తయింది. అలాగే ఏపీలోని 106 పురపాలక, నగర పంచాయతీల్లో డిలిమిటేషన్ పూర్తైన 58 చోట్ల కూడా సెప్టెంబరు 3నే జాబితాలను వెల్లడించారు. మిగిలిన 12 నగర పాలక సంస్థలు, 29 పురపాలక, నగర పంచాయతీల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియ సెప్టెంబర్ 14 నుంచి 17 మధ్య పూర్తి కానున్నందున - ఆయా చోట్ల ఓటర్ల జాబితా ప్రచురణకు కొత్త తేదీని ఖరారు చేయాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సెప్టెంబర్ 13న ఎన్నికల సంఘానికి లేఖ రాశారు.రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని ఎస్?ఈసీ పరిశీలించింది. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 22ను ప్రచురణ తేదీగా ఖరారు చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. తాజా ఓటర్ల జాబితాల ప్రచురణతో ఆయా పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ సిద్ధమవుతోంది.

## అసెంబ్లీలో 22ఎపై చర్చ..
## రెవెన్యూ శాఖపై సీఎం సమీక్ష



**హైదరాబాద్, సెప్టెంబర్ 15:** రెవెన్యూ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోనిలో ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. 22ఎపై చర్చ - బుధవారం అసెంబ్లీలో 22ూ పై చర్చించాల్సిన అంశాలపై సీఎం రేవంత్ సమీక్షించారు. ఈ సందర్భంగా 22ఎ జాబితాపై సీఎం రేవంత్‌కు రెవెన్యూ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సమీక్షలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్, సీఎస్ సంజయ్ జాజుతోపాటు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమీక్ష సీఎం రేవంత్ రెడ్డితో మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, శ్రీధర్ బాబు, వివేక్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం అసెంబ్లీలో 22ఏ, ఎల్ నినోపై చర్చ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహం గురించి వారు చర్చించారు.లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి: డిప్యూటీ సీఎంనవంబర్19 నుంచి ‘రాజీవ్ యువ వికాసం’ తొలి విడత సాయం అందిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. మంగళవారం ప్రజాభవన్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమంపై ఆయన సమీక్షించారు. రూ. లక్ష లోపు స్వయం ఉపాధి యూనిట్లకు తొలి విడత ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఎస్సీ గురుకులాల్లో కేంద్రీకృత యంత్రాలతో వంటశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. మెకనైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు రూ. 25 కోట్ల నిధుల విడుదల చేస్తున్నట్లు చెప్పారు. 15 రోజుల్లో కేంద్రీకృత వంటశాలలపై కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు ఆయన స్పష్టం చేశారు.

### ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు..

# కాంగ్రెస్ ఓటమి ఖాయం



**హైదరాబాద్:**ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పెట్టుకున్న ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై హైద రాబాద్ బాగ్ లింగంపల్లిలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోం దని ఆరోపించారు. వారిని చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని వ్యాఖ్యాని ంచారు.తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వా ములుగా చూస్తామని కవిత చెప్పారు. ఉద్యోగులను గౌరవించేలా, వారు సంతోషంగా పనిచేసేలా తమ ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయులు ఉద్యోగం కన్నా ఉద్యమానికే ప్రాధాన్యం ఇచ్చి పోరాడారని కవిత గుర్తు చేశారు. రాష్ట్రంలో 630 మండ లాలకు కేవలం ఎనిమిది మంది పర్మినెంట్ మండల విద్యాధికారులు (ఎంఈవోలు) ఉండటం విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత, నాణ్యమైన విద్య అందాలంటే బలమైన యంత్రాంగం అవసరమని అన్నారు.

### తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత

# దమనకాండ నడుస్తోంది

**హైదరాబాద్, సెప్టెంబర్ 15 :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత దమనకాండ నడుస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ( ఆరోపించారు. రజాకార్ల పాలనలో ప్రజలు పడ్డ ఇబ్బందులు, రక్తపు గుర్తులు కనిపి స్తాయని పేర్కొన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చొరవతో విముక్తి కలిగిందని చెప్పుకొచ్చారు. (మంగళవారం) హైదరాబాద్‌లో కిషన్‌రెడ్డి మాట్లాడారు. నిజాం మెడలు వంచడంతో 1948 సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ గడ్డకు ముక్తి లభించిందని వెల్లడించారు. విమోచన చరిత్రను గత పాలకులు తొక్కిపెట్టారని విమర్శించారు.ఈ రెండు పార్టీలు ప్రజలకు ద్రోహం చేస్తున్నాయి..కాగ్రెస్, బీఆర్ఎస్‌లు విమోచన వేడుకలు జరపడానికి ఎందుకు భయపడుతున్నాయని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఏంఐఎం మోచేతి నీళ్లు తాగి ఈ రెండు పార్టీలు ప్రజలకు ద్రోహం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. 90వ దశకంలో హైదరాబాద్ ముక్తి దివస్ చేయాలని అనేక పోరాటాలు చేశామని ప్రస్తావించారు. గత ఐదేళ్ల నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాల సారథ్యంలో ఈ వేడుకలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఇది రాజకీయ పరమైన అంశం కాదని .. యావత్తు తెలంగాణ నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్ష అని ఉద్ఘాటించారు. భారత మాజీ ఉపరాష్ట్రపతితో పాటు పలువురు కేంద్ర మంత్రులు తాము నిర్వహించే విమోచన వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. సెప్టెంబర్ 17వ తేదీన నిర్వహించే



విమోచన వేడుకలకు హైదరాబాద్, తెలంగాణ ప్రజలు స్వచ్ఛందంగా రావాలని కోరారు.అందుకోసమే విమోచన దినోత్సవం నిర్వహిస్తున్నాం. సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గత ఐదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇది విలీనం, విద్రోహం అనేవాళ్లకు తాము తెలంగాణ స్వాత్రంత్ర్యం అంటామంటామని అభిప్రాయపడ్డారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడం ప్రభుత్వాల విధి అని తెలిపారు. అందుకోసమే విమోచన దినోత్సవం పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ౬

### యూపీఐ లావాదేవీలపై

# బాదుడు

- రూ.2వేలు దాటితే ఎండీఆర్ ఛార్జీలు
- అమల్లోకి ఎప్పుడంటే?

**ఢిల్లీ:**యూపీఐ చెల్లింపుల్లో కీలక మార్పులకు రంగం సిద్ధమైంది. రూ. 2 వేలకు మించిన కొన్ని యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కొత్త విధానాన్ని ప్రకటించింది. ఇకపై వ్యక్తులు రూ. 2వేలకు మించి వ్యాపారులకు చేసే పేమెంట్స్?పై 0.4 శాతం ఛార్జీ వర్తిస్తుందని స్పష్టంచేసింది. ఈ మార్పులు అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే వ్యక్తుల మధ్య జరిగే లావాదేవీలపై ఈ ఛార్జీ భారం పడదు. వారు యూపీఐ ద్వారా చెల్లింపులు చేయడం గతంలో మాదిరిగానే ఉచితంగానే కొనసాగు తుంది. వ్యక్తుల మధ్య జరిగే నగదు లావా దేవీలు , రూ. 2000లోపు వ్యాపార చెల్లింపులు ఎండీఆర్ పరిధిలోకి రావని స్పష్టంచేసింది. రూ. 2 వేలకు మించిన యూపీఐ

### వెయ్యి రోజుల పాలనపై సమాధానం చెప్పలేక

# మాపై దాడులు చేస్తారా?




**ఢిల్లీ, సెప్టెంబర్ 15 :** వెయ్యి రోజుల తర్వాత తాము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తమపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ దాడులకు తెగబడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలను కూడా లెక్క చేయకుండా పోరాడిన నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ ఇంటిపైన దాడి చేస్తారా.? అని ఆగ్రహించారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. ఆ తర్వాత ఈ దాడిని ఆపాలని పోలీస్ స్టేషన్‌కు వెళ్తే తమపై కూడా దాడి చేయడానికి ప్రయత్నించారని ఆరోపించా రు. నిన్న మళ్లీ సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లోపల తన పీఆర్వో, పీఏలపై 15 మందితో దాడికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించిందని విమర్శించారు.పోలీస్ స్టేషన్‌లో దాడికి ప్రయత్నించి ంది గుండాలా?, పోలీసులా?, మఫ్టీలో వచ్చి దాడి చేసిన వారు ఎవరో తేలాలి? అని కేటీఆర్ డిమాండ్ చేశారు. తమ వారిపై జరిగిన దాడిపైన ఎఫ్ఐఆర్ నమోదు చేయమంటే కూడా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కంటే ఎక్కువగా పని చేస్తోందని విమర్శించారు. గుండాల మాదిరిగా పోలీస్ స్టేషన్‌లో దాడులకు తెగబడిన వారికి.. మద్దతు ఇచ్చిన వారిపై ఎఫ్ఐఆర్లు ఎందుకు నమోదు చేయట్లేదని ప్రశ్నించారు.

# పరిగిలో జోరుగా రేషన్ బియ్యం రీసైక్లింగ్ దందా

- నిరుపేదల కడుపుకొడుతున్న రేషన్ మాఫియా..
- పేదలకు దక్కాల్సిన బియ్యం దళారులపాలు..
- అక్రమార్కులకు అధికారుల సహకారం
- దోపిడీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి..
- బీజేపీ పట్టణ అధ్యక్షులు గుండెపల్లి బాలకృష్ణారెడ్డి



**పరిగి, సెప్టెంబర్ 16 ( తెలంగాణ డైలీ న్యూస్ ) :**
పరిగి గడ్డపై నిరుపేదల ఆకలి తీరాల్సిన రేషన్ బియ్యం అక్రమార్కుల చేతుల్లో అన్యాక్రాంతం అవుతోంది. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను కొందరు స్వార్థపరులు తమ వ్యాపార సామ్రాజ్యానికి పునాదులుగా మలుచుకుంటున్నారు. అర్హులైన పేదలకు చేరాల్సిన సబ్సిడీ బియ్యం నేరుగా మాఫియా చేతుల్లోకి వెళ్తూ, నిరాటంకంగా రీసైక్లింగ్ దందా సాగుతోంది. పల్లెల్లో అమాయక ప్రజల నుంచి తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేస్తున్న దళారులు, రాత్రికి రాత్రే వాటిని రహస్య గోదాములకు తరలిస్తున్నారు. ?ఇలా సేకరించిన సరుకును రీసైక్లింగ్ చేసి, పాలిష్ పట్టించి, బయటి మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. ఈ దందా ఎవరి కనుసన్నల్లో జరుగుతుందనేది అందరికీ తెలిసినా, సంబంధిత అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాల్సిన యంత్రాంగం మామూళ్ల మత్తులో జోగడం వలనే అక్రమార్కులు మరింత రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ లక్ష్యాలు నీరుగారిపోతున్నా, ప్రజాధనం లూటీ అవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. నిబంధనలకు విరుద్ధంగా నివాస ప్రాంతాల్లోనే ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ గోదాములు వెలుస్తున్నా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. ఈ అక్రమ రవాణాను ప్రశ్నించే వారిని అణచి వేయడానికి మాఫియా బెదిరింపులకు దిగుతోంది. అప్పుడప్పుడు నామమాత్రపు తవుడు దాడులు చేసి చేతులు దులుపుకోవడం మినహా అసలు సూత్రధారులను చట్టం ముందు నిలబెట్టడంలో అధికారులు విఫలమవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, పరిగి ప్రాంతంలో వేళ్లూనుకున్న ఈ రేషన్ బియ్యం మాఫియాపై ఉక్కుపాదం మోపాలని, బాధ్యులైన కీలుబొమ్మ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు తీవ్రంగా కోరుతున్నారు.

**దోపిడీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.. గుండెపల్లి బాలకృష్ణారెడ్డి**

పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతూ, అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తున్నదని బీజేపీ పరిగి పట్టణ అధ్యక్షులు గుండెపల్లి బాలకృష్ణారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిగి కేంద్రంగా రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి, వాటిని 25 కిలోల బస్తాల్లోకి మార్చి బ్రాండెడ్ బియ్యం పేరుతో బహిరంగ మార్కెట్లో అమ్ముకుంటున్నారు. అమాయక ప్రజలను బూటకపు మాటలతో మోసగిస్తున్న ఈ వ్యాపారులు మిల్లుల యజమానుల వెనుక కొంతమంది ప్రజాప్రతినిధులు, కొందరు అవినీతి అధికారులు కుమ్మక్కై అండగా ఉంటున్నారనే ఆరోపణలు తీవ్రంగా వస్తున్నాయి. ప్రభుత్వ ధనాన్ని దోచుకుంటూ, పేదవారి పొట్ట కొడుతున్న ఈ అక్రమ దందాను వెంటనే అణచివేయాల్సిన అవసరం ఉందని బాలకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. అధికారుల ఉదాసీన వైఖరి చూసీ చూడనట్టు వ్యవహరించడం జిల్లాలో ఎక్కడో ఒకచోట రేషన్ బియ్యం పట్టుబడుతున్నా (ఉదాహరణకు రాజాపూర్ వద్ద వాహనంలో పట్టుబడిన ఘటన), సంబంధిత సివిల్ సప్లై అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తూతూమంత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప, లోతైన దర్యాప్తు చేయడం లేదు. మిల్లుల్లో అసలు ఎంత ధాన్యం ఉంది రిజిస్టర్లలో స్టాక్ సరిగ్గా ఉందా లేదా అని తనిఖీ చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. పైగా అక్రమార్కులకు సహకరిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

**ప్రభుత్వ నిబంధనలకు తూట్లు - అధికారుల నిర్లక్ష్యం**

నిబంధనల ప్రకారం ప్రతి తహశీల్దార్ నెలలో కనీసం రెండు, మూడు రేషన్ దుకాణాలను విధిగా తనిఖీ చేయాల్సి ఉంది. కానీ క్షేత్ర స్థాయిలో అది అమలు కావడం లేదు. కేవలం ధరణి భూభారతి రిజిస్ట్రేషన్లకే పరిమితమై, డీలర్ల దోపిడీకి అక్రమార్కుల అక్రమ రవాణాకు అధికారులు పరోక్షంగా కారణమవుతున్నారు. పర్యవేక్షణ లోపించడం వల్లనే రేషన్ బియ్యం పాలిషింగ్ దందా నియోజకవర్గంలో విచ్చలవిడిగా సాగుతోంది.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, పరిగి నియోజక వర్గంలో నిరంతరం నిఘా విస్తృత తనిఖీలు చేపట్టాలి. ఈ రేషన్ బియ్యం రీసైక్లింగ్ పాలిషింగ్ దందా వెనుక ఉన్న అసలు సూత్రధారులను, వారికి అండగా నిలుస్తున్న అధికారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న రైస్ మిల్లుల లైసెన్సులు రద్దు చేసి, పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలి. పేద ప్రజల హక్కులను కాలరాసే ఈ అక్రమ దందాపై మీడియా ప్రముఖులు, ప్రజలు కూడా గళం విప్పాలని భారతీయ జనతా పార్టీ తరఫున కోరుతున్నానని బాల కృష్ణారెడ్డి తెలిపారు.

# ద్వారక యువజన సేన

## వినాయకఉత్సవ కమిటీకి అమ్మిఫైర్ అందజేత





- యువతకు ఎల్లప్పుడూ నా సహకారం ఉంటుంది. ఆకారపు రాజు

**పరిగి, సెప్టెంబర్ 16 ( తెలంగాణ డైలీ న్యూస్ ) :**
పరిగి పట్టణం అనంతరెడ్డి నగర్ కాలనీ 5వ వార్డులో ద్వారక యువజన సేన వినాయక ఉత్సవ కమిటీకి పరిగి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకారపు రాజు అమ్మిఫైర్ బహుమతిగా ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆకారపు రాజు మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలు హిందూ సంప్రదాయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, ఇలాంటి సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలలో పాలుపంచుకోవడం అభినందనీయం. అనంతరెడ్డి నగర్ కాలనీ 5వ వార్డు ద్వారక యువజన సేన సభ్యులు ఎప్పుడూ ముందుంటారని నాకు తెలుసు. భక్తులకు, ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు నా వంతు సహకారంగా ఈ ఆమ్మిఫైర్ అందించడం చాలా సంతోషంగా ఉంది. పండుగను అందరూ కలిసికట్టుగా, ప్రశాంతంగా జరుపుకోవాలని కోరుకుంటూ, కాలనీ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస తెలియజేస్తున్నానని ఆకారపు రాజు

**అమ్మిఫైర్ ఇచ్చినందుకు ఆకార ప్రాజెక్టు ధన్యవాదాలు..**

ద్వారక యువజన సేన వినాయక ఉత్సవ కమిటీ సభ్యుల మాట్లాడుతూ..?"మా కాలనీలోని వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం కోసం మా అభ్యర్థనను మన్నించి, వెంటనే స్పందించి అమ్మిఫైర్ ఇప్పించిన పరిగి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకారపు రాజు కి మా ద్వారక యువజన సేన కాలనీ వాసుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. యువతకు, సామాజిక కార్యక్రమాలకు రాజు ఎల్లప్పుడూ ఇస్తున్న సహకారం మరువలేనిది. వారి సహకా మా కాలనీ అభివృద్ధికి, యువత సంక్షేమానికి అండగా ఉంటున్న వారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో స్థానిక యువజన సేన సభ్యులు, కాలనీ పెద్దలు మరియు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నిరసన ఎఫెక్టో.. మొదలైన రోడ్డు పనులు

- భూములు తీసుకోవడంలో బిజీగా ఉన్న పరిగి ఎమ్మెల్యే
- మా వల్లే అభివృద్ధి అంటే ప్రజలు నవ్వుకుంటారు..
- చేతకానితనానికి సిగ్గులేకుండా ప్రచారమా?
- ప్రజల తిరుగుబాటుతోనే దిగివచ్చారని విమర్శ
- పరిగి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మాణిక్యం



**పరిగి, సెప్టెంబర్ 16( తెలంగాణ డైలీ న్యూస్ ) :**
రోడ్డు పనులు ప్రారంభం కావడానికి ప్రజల పోరాటమే కారణమని అందరికీ తెలిసినా, కాంగ్రెస్ సర్పంచులు మాత్రం ఇదంతా తమ ఎమ్మెల్యే ఘనత అంటూ ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదంగా ఉంది. పరిగి నియోజకవర్గంలో గత మూడేళ్లుగా అభివృద్ధి పూరిగా నిలిచిపోయిందని, ఎక్కడ చూసినా సమస్యలే తాండవిస్తున్నాయని పరిగి మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు మిట్ట కోడూరు గ్రామ సర్పంచ్ మాణిక్యం ఆరోపించారు. ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ.. చాలాకాలంగా నిలిచిపోయి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న పరిగి – లక్నాపూర్ డబల్ రోడ్డు నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభం కావడం వెనుక పూర్తిగా బీఆర్ఎస్ నాయకులు, స్థానిక గ్రామాల ప్రజల నిరసనల పోరాటమే ప్రధాన కారణమని మిట్ట కోడూరు గ్రామ సర్పంచ్ మాణిక్యం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు చేస్తున్న ప్రకటనలు, వితండవాదాలపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజా ఉద్యమం ద్వారానే ఈ పనులు మళ్లీ పట్టాలెక్కాయని, అంతేకానీ కాంగ్రెస్ నాయకుల చొరవ వల్ల కాదని ఆయన తేల్చిచెప్పారు. ?పరిగి పరిధిలో గత మూడేళ్లుగా రోడ్డు పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందని, ఎక్కడ కూడా ఎలాంటి అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని సర్పంచ్ మాణిక్యం ఆరోపించారు. అయినప్పటికీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు మాత్రం అంతా తమ ఎమ్మెల్యే వల్లే అభివృద్ధి జరుగుతోందని చెప్పుకోవడం అత్యంత హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో రెండేళ్లు కరోనా మహమ్మారి కారణంగా సంక్షోభంలో గడిచినప్పటికీ, మిగతా మూడేళ్లలో పరిగి నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశామని ఆయన గుర్తుచేశారు.తుంకులగడ్డ నుండి లక్నాపూర్ వరకు డబల్ రోడ్డు నిర్మిస్తామని చెప్పి పనులు ప్రారంభించి రెండేళ్లు గడిచినా ఇంతవరకు ఎలాంటి పురోగతి లేదని, అలాంటిది ఇప్పుడు ఎందుకు పనులు ప్రారంభించాల్సి వచ్చిందో కాంగ్రెస్ నాయకులకు ఇప్పటికీ అర్థం కాలేదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. రోడ్డు పనులు ప్రారంభం కావడానికి కారణం ఏమిటో అందరికీ తెలుసని, అయినా సరే సిగ్గులేకుండా మళ్లీ సోషల్ మీడియాలో వీడియోలు తీసి పెడుతూ క్రెడిట్ కొట్టేయాలని చూస్తున్నారని మాణిక్యం తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల సౌకర్యార్థం చేపట్టాల్సిన ఈ రోడ్డు పనులు పూర్తిగా నత్తనడకన సాగడంతో విసిగిపోయిన ఆయా గ్రామాల ప్రజలు, సర్పంచులు మరియు బీఆర్ఎస్ నాయకులు గతంలో పెద్దఎత్తున నిరసనలతో పాటు పాదయాత్రలు కూడా చేపట్టారని ఆయన వివరించారు.
ఈ ప్రజా ఉద్యమ ఒత్తిడిని తట్టుకోలేకనే ప్రభుత్వం మరియు అధికారులు దిగివచ్చి పనులను పునఃప్రారంభించారనేది నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసిన బహిరంగ సత్యమని మాణిక్యం స్పష్టం చేశారు. ఒకవేళ ఆనాడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ పాదయాత్రలు, నిరసనలు చేపట్టకుంటే ఈ రోడ్డు పనులు ఇప్పట్లో ప్రారంభమయ్యేవే కావని ప్రజలు అందరూ స్పష్టంగా చర్చించుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రజలు మరియు ప్రతిపక్షాల ఒత్తిడితో రోడ్డు పనులు మొదలైన తర్వాత, కాంగ్రెస్ సర్పంచులు మరియు నాయకులు తమ పర్మిషన్ లేకుంటే బీఆర్ఎస్ నాయకులు, ఈ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కాలు కూడా బయట పెట్టలేరు అంటూ చేస్తున్న వ్యాఖ్యలు అత్యంత హాస్యాస్పదంగా ఉన్నాయని ప్రతిపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
పనులు ప్రారంభం కావడానికి కారణం ప్రజా ఉద్యమమేనని అందరికీ స్పష్టంగా తెలిసినా, అధికార పార్టీ నాయకులు ఇలాంటి సిగ్గుమాలిన మాటలు మాట్లాడటం విచిత్రంగా ఉందని ప్రతిపక్షాలు నవ్వుకుంటున్నాయని మాణిక్యం ఎద్దేవా చేశారు. ఏది ఏమైనా, ప్రజల నిరసన గళమే ఈ రోడ్డు పనులను వేగవంతం చేసిందని నియోజకవర్గ ప్రజలు బలంగా నమ్ముతున్నారని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడి సాధించుకున్న ఈ విజయంపై కాంగ్రెస్ నాయకులు బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని, లేదనుకుంటే ప్రజలే తగిన సమయంలో వారికి తగిన గుణపాఠం చెబుతారని మిట్ట కోడూరు సర్పంచ్ మాణిక్యం హెచ్చరించారు

# టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



- యూనియన్ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, అధ్యక్షుడు డి.వి.కె. రావు

**పరిగి, సెప్టెంబర్ ( తెలంగాణ డైలీ న్యూస్ ) :** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో బస్ భవన్‌లో ఎండీకి వినతిపత్రం సమర్పించారు. 2017, 2021 వేతన సవరణ బకాయిలను వెంటనే చెల్లించాలి. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం డిపోల ఉద్యోగులకు 24 శాతం హెచ్ఆర్ఏ వర్తింపజేయాలి. డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులర్ పద్ధతిలో బదిలీ చేయాలి. యూనియన్ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, అధ్యక్షుడు డి.వి.కె. రావు మాట్లాడుతూ... 2017 వేతన సవరణ బకాయిలు అందక రిటైర్డ్ అయిన సుమారు 400 మంది ఉద్యోగులు డబ్బులు తీసుకోకుండానే మరణించడం విచారకరమన్నారు. 2021 వేతన సవరణ బకాయిలను కూడా ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలని కోరారు. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం డిపోలు జీహెచ్ఎంసీ పరిధిలోకి రావడంతో ప్రభుత్వ ఉద్యోగులకు 24 శాతం హెచ్ఆర్ఏ అమలవుతున్నట్లుగానే ఆర్టీసీ ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వివిధ ప్రాంతాల్లో డిప్యూటేషన్‌పై ఏళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగులను సొంత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశించడం వల్ల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, వారిని 'వన్ టైమ్ ట్రాన్స్‌ఫర్' కింద పర్మినెంట్‌గా బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అబ్దుల్ రజాక్, గోలనకొండ వేణు, బి. దర్శన్, రాందాస్ యాదయ్య, కె. రవీందర్, ఎస్. మతక్లాల్, ఎం.డి. సిరాజ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసిన సత్యనారాయణ దంపతులు

**దోమ, సెప్టెంబర్ 16 ( తెలంగాణ డైలీ న్యూస్ ) :**
వికారాబాద్ జిల్లా దోమ మండలం శివారెడ్డిపల్లి గ్రామంలో వెలసిన మహాగణపతిని దర్శించుకుని, సత్యనారాయణ దంపతులు మొదటి పూజా కార్యక్రమంలో ఘనంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ దేవుడిని ప్రార్థించారు.?ఈ పూజా కార్యక్రమం అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ..మా గ్రామంలో వెలసిన ఈ మహాగణపతికి మొదటి పూజ చేసే అవకాశం లభించడం మా దంపతుల పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. విఘ్నేశ్వరుని ఆశీస్సులు మా గ్రామంపై, ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మనసారా కోరుకున్నాను. వర్షాలు బాగా కురిసి, పాడిపంటలతో గ్రామం కళకళలాడాలని, ప్రతి ఒక్కరింట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆ వినాయకుడిని వేడుకున్నాను. ఇలాంటి పవిత్ర కార్యక్రమాలలో భక్తిశ్రద్ధలతో పాల్గొనడం మన సంస్కృతిని కాపాడుకోవడానికి ఎంతో దోహదపడుతుంది.?అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ అమృతాంజనేయ స్వామి దేవాలయంలో వైభవంగా గణేష్ ఉత్సవాలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన వార్డు కౌన్సిలర్ వారాల రవీంద్ర దంపతులు

**పరిగి, సెప్టెంబర్ 16 ( తెలంగాణ డైలీ న్యూస్ ) :**
పరిగి పట్టణంలోని 10 వ వార్డు టీచర్స్ కాలనీలో వెలసిన శ్రీ అమృతాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామసేన కమిటీ ఆధ్వర్యంలో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.బీ ఈ పవిత్ర కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ వరాల రవీంద్ర దంపతులు ముఖ్య అతిథిగా విచ్చేసి తొలి పూజ నిర్వహించారు. ఈ వేడుకల్లో కాలనీవాసులు, మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ వారాల రవీంద్ర మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలు మన సంస్కృతికి, ఐక్యతకు ప్రతీక. విఘ్నేశ్వరుని కృపతో మన టీచర్స్ కాలనీ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను. శ్రీరామసేన కమిటీ ఆధ్వర్యంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. పండగలను అందరం కలిసిమెలిసి, ప్రశాంత వాతావరణంలో, భక్తిభావంతో జరుపుకోవాలి. వినాయక నవరాత్రులు కాలనీలో మరింత ఐక్యతను తీసుకురావాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను." అని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు



# పరిగి ఎమ్మెల్యే
# అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి

- నిండు అసెంబ్లీలో తప్పుడు ప్రకటనలు చేయడం సిగ్గుచేటు
- భూములు ఇవ్వబోమని రోడ్డెక్కిన రైతులపై నిర్బంధం,
- రైతులపై వివక్ష చూపడం నీచమైన చర్య..
- పరిగి మండలం రంగంపల్లి సర్పంచ్ అశోక్ ముదిరాజ్



**పరిగి, సెప్టెంబర్ 16 ( తెలంగాణ డైలి న్యూస్ ) :**

?రాష్ట్రవ్యాప్తంగా రైతులు తమ భూములు ఇవ్వబోమంటూ వివిధ రూపాల్లో ధర్నాలు, ఆందోళనలు చేస్తుంటే, ప్రజాప్రతినిధులుగా ఉండాల్సిన వారు వారి సమస్యలను పరిష్కరించాల్సింది పోయి తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని రంగంపల్లి గ్రామ సర్పంచ్ అశోక్ ముదిరాజ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.స్థానిక పరిగి ఎమ్మెల్యే తీరుపై ఆయన విరుచుకుపడుతూ ఒక ప్రకటన విడుదల చేశారు.క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు ఏమిటో తెలుసుకోకుండా, రైతులు ఎవరూ భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేకపోయినా సరే... నిండు అసెంబ్లీలో మాత్రం "రైతులు భూములు ఇస్తున్నారంటూ" ఎమ్మెల్యే పచ్చి అబద్ధాలు మాట్లాడడం అత్యంత సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యే అసెంబ్లీ సాక్షిగా చేసిన ఆ అబద్ధపు మాటలను ఖండిస్తూ, రంగంపల్లి గ్రామ రైతులు ఉదయం నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు మంచినీళ్లు కూడా ముట్టుకోకుండా రోడ్డుపై శాంతియుతంగా నిరసన తెలిపారని గుర్తు చేశారు.అయినప్పటికీ, కనీసం ఆ ప్రాంతానికి వచ్చి రైతుల గోడును వినేందుకు గానీ, వారిని పరామర్శించేందు కు గానీ ఎమ్మెల్యే ఏమాత్రం ప్రయత్నం చేయలేదని ఆరోపి ంచారు. అంతేకాకుండా, "మేము భూములు తీసుకోము" అని రైతులకు ఎలాంటి భరోసా ఇవ్వకపోగా, వారి ఆగ్రహాన్ని అణచివే సేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో అబద్ధాలు మాట్లాడడమే కాకుండా, ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై అర్ధరాత్రి పూట ఆకస్మిక అరెస్టులకు పాల్పడడం దారు ణమని సర్పంచ్ అశోక్ ముదిరాజ్ దుయ్యబట్టారు. అరెస్టు చేసిన రైతులను అర్ధరాత్రి నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం ఒంటి గంట వరకు చుట్టుపక్కల గ్రామాలన్నింటికీ బలవంతంగా తిప్పుతూ, వారికి కనీసం మంచినీళ్లు కూడా అందించకుండా పోలీసు లు, అధికార వర్గాలు వివక్ష చూపడం అత్యంత నీచమైన చర్యగా అభివర్ణి ంచారు.అన్నదాతల కన్నీళ్లతో ముడిపడి ఉన్న భూముల విషయంలో ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే అనుసరిస్తున్న ఈ వైఖరిని రైతులందరూ గమనిస్తున్నారని హెచ్చరించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తన అబద్ధపు ప్రచారాలను, భూ సేకరణ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టే ధోరణిని మానుకోవాలని అశో క్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే భవి ష్యత్తులో ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరే కతను ఎదు ర్కొవాల్సి వస్తుందని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

# మా భూముల జోలికి వస్తే
# ఉద్యమం తప్పదు

- కమిషన్ల కోసం పేద రైతుల భూములు లాక్కుంటారా..
- బలవంతంగా లాక్కుంటామని చూస్తే ఊరుకునేది లేదు..
- పాణాలు పోయినా.. భూములు ఇచ్చేది లేదు..

బట్ల చెందారం గ్రామ రైతు తిరుమలయ్య



**దోమ, సెప్టెంబర్ 16 ( తెలంగాణ డైలి న్యూస్ ) :**

రైతులు ఇష్టపూర్వకంగానే భూములు ఇస్తామన్నట్లు ఎమ్మెల్యే సభలో తప్పుడు ప్రచారం చేయడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం6 చేస్తున్నారు. చిన్నా సన్నకారు రైతులు తమకున్న కొద్దిపాటి భూములను నమ్ముకుని బతుకుతుంటే, వాటిపై పడటం ఎంతవరకు సమంజసమని ఎమ్మెల్యేను ప్రశ్నించిన రైతు తిరుమలయ్య, వికారాబాద్ జిల్లా ?దోమ మండల పరిధిలోని బట్ల చందారం గ్రామంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు విషయంలో రైతుల నుంచి తీవ్ర వ్యతిరేక్త వ్యక్తమవుతోంది. ?స్థానిక పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఓ రైతు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ?బట్ల చందారం గ్రామానికి చెందిన రైతు తిరుమలయ్య ఎమ్మెల్యే తీరును తీవ్రంగా తప్పుబట్టారు. ?నిండు అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అసత్యాలు మాట్లాడారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా తిరుమలయ్య మాట్లాడుతూ.. అయ్యా ఎమ్మెల్యే గారూ... మేము మా భూములు ఎప్పుడు ఇస్తామని చెప్పాము?" అంటూ తిరుమలయ్య బహిరంగంగా నిలదీశారు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భూములు ఇస్తామని చెప్పారంటూ ఎమ్మెల్యే సభలో తప్పుడు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అసత్య ప్రకటనపై నియోజకవర్గంలోని రైతాంగం తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతోందని స్పష్టం చేశారు.

**భూమే మాకు జీవనాధారం..**

మాకు ఉన్న కాస్త భూమిని నమ్ముకుని బతుకుతున్న మా పొట్ట కొట్టాలని చూస్తావా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నా సన్నకారు రైతులు తమకున్న కొద్దిపాటి భూమిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నామని గుర్తుచేశారు. అలాంటి పేద రైతుల భూములను లాక్కుని ఇండస్ట్రియల్ పార్కులు పెడతామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరి ంచారు. నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు వేల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయని తిరుమలయ్య గుర్తుచేశారు. మీకు నిజంగా ఇండస్ట్రియల్ పార్కులు పెట్టాలనే ఉద్దేశం ఉంటే ప్రభుత్వ భూముల్లో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అంతేకాని, పేద రైతుల పొలాలపై కన్నేసి వారిని రోడ్డున పడేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

**- అభివృద్ధిని గాలికి వదిలేసి పంట పాలాలపై పడ్డారేంటయ్యా..**

?అభివృద్ధి పనులను గాలికొదిలేసి, కేవలం కమిషన్ల కక్కుర్తితోనే పేద రైతుల పంట భూములపై పడ్డారని మండిపడ్డారు. ?అధికారంలోకి వచ్చిన నాటి నుండి నియోజకవర్గంలో నలుమూలలా ఉన్న పేద రైతుల భూములను గుంజుకో వడమే పనిగా పెటుకున్నారని విమర్శించారు.అభివృద్ధి అంటే ఓటేసి గెలిపించిన ప్రజలకు, నిన్ను నమ్మిన జనాలకు మంచి చేయడం అని హితవు పలికారు. అంతేకాని, ప్రజలకు మంచి చేయడం మాని వారి భూములు లాక్కోవడమేనా మీ రాజకీయ లక్ష్యమని సూటిగా ప్రశ్నించారు. ?రైతుల సంక్షేమం గురించి మాట్లాడాల్సిన ప్రజాప్రతినిధులే వారి పొట్ట కొట్టాలని చూస్తే ప్రజలు తిరుగుబాటు చేయడం ఖాయమన్నారు.

**బలవంతంగా లాక్కుంటామని చూస్తే ఊరుకునేది లేదు..**

ఆఖరిగా ఎమ్మెల్యే అనుకుంటున్నట్లు పోలీసులను అడ్డుపెట్టుకొని ఎలాగోలా భూములు లాక్కుందామని చూస్తున్నారని ఆరోపించారు. ?పోలీసుల బలప్రయోగంతో భూములు గుంజుకోవాలని చూస్తే రైతుల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ?తమ ప్రాణాలు పోయినా సరే ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు మాత్రం ఇచ్చేది లేదంటూ తేల్చిచెప్పారు. రైతుల శ్రేయస్సును విస్మరి ంచి బలవంతపు భూసేకరణకు పూనుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ?బట్ల చందారం గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల రైతులు కూడా ఈ ఆందోళనకు మద్దతుగా నిలుస్తున్నారు.

**భవిష్యత్తులో వ్యవసాయం కనుమరుగవుతుంది..**

కష్టపడి సంపాదించుకున్న భూమిని, తాతముత్తాల నుంచి సాగు చేసుకుంటున్న నేలను వదులుకునే ప్రసక్తే లేదని రైతులు స్పష్టం చేస్తున్నారు.ప్రభుత్వాలు మారినా పేద రైతుల బతుకులు మాత్రం మారడం లేదని రైతాంగం వాపోతోంది. పరిశ్రమల పేరుతో సారవంతమైన భూములను లాక్కుంటే భవిష్యత్తులో వ్యవసాయం కనుమరుగవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తన ప్రకటనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రైతుల కడుపు కొట్టేలా వ్యవహరించడం మానుకోవాలని స్పష్టం చేస్తున్నారు. లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా రైతు సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# మావోయిస్టు నేత సుశీలరాణి లొంగుబాటు

**నిజామాబాద్** మూడు దశాబ్దాలకు పైగా మావోయిస్టు ఉద్యమంలో కొనసాగిన నిజామాబాద్ జిల్లాకు చెందిన నక్క సుశీలరాణి మంగళవారం నిజామాబాద్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. మావోయిస్టుల లొంగుబాటు, పునరావాస విధానం కింద.. సుశీలపై ఉన్న రూ.5లక్షల రివార్డుతో పాటు ఆర్థిక సహాయంగా రూ.25వేలను నిజామాబాద్ కమిషనర్ సాయిచైతన్య ఆమెకు అందజేశారు. బోధన్‌లోని శక్కర్‌నగర్‌కు చెందిన సుశీల 1992 నుంచి మావోయిస్టు ఉద్యవంలో ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని మాడ్ డీవీసీలో




డివిజన్ కమిటీ సభ్యురాలిగా(డీసీఎం), ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ కమిటీ(ఈడీసీ) సభ్యురాలిగా పనిచేశారు.

సుశీల తండ్రి రామకృష్ణ నిజాంషుగర్ ఫ్యాక్టరీలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేశారు. సుశీల విద్యాభ్యాసం అంతా హైదరాబాద్‌లోనే కొనసాగగా డిగ్రీ చదువుతున్న సమయంలో ఉద్యమం వైపు ఆకర్షితురాలై అజ్ఞాతంలోకి వెళ్లినట్లు పోలీ సులు తెలిపారు.

ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతం, దండకారణ్యం, ఛత్తీస్‌గఢ్ మాడ్ తదితర ప్రాంతాల్లో మావోయిస్టు పార్టీ కార్యక్రమాల్లో సుశీల కీలక బాధ్యతలు నిర్వహించారని చెప్పారు.

# తండాల అభివృద్ధి
## బీఆర్ఎస్ తోనే సాధ్యం




- గిరిజనుల అభ్యున్నతికి కేసీఆర్ చేసిన కృషి మరువలేనిది
- మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, సెప్టెంబర్ 16 ( తెలంగాణ డైలి న్యూస్ ) :**

జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ గిరిజన నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ వాల్యా నాయక్ ప్రత్యేకంగా సమావే శమయ్యారు. అనంతరం జడ్చర్ల పట్టణంలోని అంబే ద్కర్ కళాభవన్ లో మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఎల్లుండి అన్ని తండాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.?సెప్టెంబర్ 17న గిరిజన సోదరుల రిజర్వేషన్ల పెంపు డిమాండ్ ను కేసీఆర్ నెరవేర్చారని, గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుండి 10 శాతానికి పెంచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో తండాలు అభివృద్ధికి దూరంగా ఉండేవని, జడ్చర్ల నియోజకవర్గంలో అప్పట్లో కేవలం రెండు తండాల్లో మాత్రమే వాటర్ ట్యాంకులు ఉండేవని గుర్తుచేశారు.

మంచినీళ్ల కోసం తండా వాసులు పడ్డ కష్టాలను మిషన్ భగీరథ ద్వారా సురక్షిత మంచినీటిని అందించి దూరం చేశామన్నారు.కేసీఆర్ తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడంతో వాటి రూపు రేఖలే పూర్తిగా మారిపోయాయని, తండాల్లో కనీవినీ ఎరుగని అభివృద్ధి జరిగి గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డాయని చెప్పారు.70 ఏళ్లలో కాంగ్రెస్, టీడీపీ చేయ లేని అభివృద్ధిని బీఆర్ఎస్ చేసి చూపిం చిందని, వేలాది మంది గిరిజన విద్యార్థులు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ చదువుతున్నారని తెలిపారు.అభి వృద్ధి మాట ల్లో కాకుండా చేతల్లో చేసి చూపిం చామని, అధికారం ముఖ్యం కాదని, ప్రజల భవిష్యత్తు మరియు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే తమకు ముఖ్యమని పేర్కొన్నారు. ప్రసుత కాంగ్రెస్ హయాంలో తెలంగాణ అభివృద్ధి వెనక్కి వెళ్తో ందని విమర్శించారు.

కాబట్టి అన్ని తండాల్లో కార్యక్రమాలు నిర్వహించి కేసీఆర్ కు కృత జ్ఞతలు తెలపాలని పిలుపునిచ్చారు.

# నెయ్యిని కొనుగోలు చేస్తున్నారా అయితే
## నాణ్యమైన నెయ్యిని ఎలా గుర్తించాలో తెలుసుకోండి.



భారతీయ వంటకాల్లో నెయ్యికి ప్రత్యేక స్థానం ఉంది. బంగారు రంగులో కనిపించే నెయ్యి రుచిని పెంచడమే కాకుండా శరీరానికి అవసరమైన కొన్ని కొవ్వు పదార్థాలు, కొవ్వులో కరిగే విటమిన్లను అందిస్తుంది. నెయ్యిలో విటమిన్ ఎ, డి, ఇ, కెతో పాటు ఒమెగా-3, ఒమెగా-6 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇందులో ఉండే బ్యూటిరేట్ అనే పదార్థం పేగుల ఆరోగ్యానికి తోడ్పడటంతోపాటు శరీరంలో వాపును తగ్గించే లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. అయితే నెయ్యిలో కేలరీలు అధికంగా ఉంటాయి కాబట్టి పరిమితంగా తీసుకోవడం అవసరం. మార్కెట్‌లో ప్రస్తుతం వివిధ రకాల నెయ్యిలు అందుబాటులో ఉన్నాయి. అయితే పోషక విలువ, స్వచ్ఛత విషయంలో అన్ని రకాల నెయ్యిలు ఒకేలా ఉండవు. నెయ్యికి పెరుగుతున్న డిమాండ్‌తో కల్తీ జరిగే ప్రమాదం కూడా ఉంది. ముఖ్యంగా దుకాణాల్లో లభించే ప్యాక్ చేసిన నెయ్యిని కొనుగోలు చేసేటప్పుడు కేవలం ప్యాక్‌పై ఉన్న పేరు లేదా లేబుల్‌ను చూసి నిర్ణయం తీసుకోకూడదని నిపుణులు సూచిస్తున్నారు.

లేబుల్ మాత్రమే చూసి చెప్పలేం..

సూపర్‌మార్కెట్‌లలో కొనుగోలు చేసే సాధారణ నెయ్యి అయినా, ఎ2 నెయ్యి అయి నా.. లేబుల్ మాత్రమే చూసి అది సరైన నెయ్యి అని నిర్ధారించలేమని నిపుణులు చెబుతున్నారు. నెయ్యి నాణ్యతను అంచనా వేయడానికి అది ఏ పాల నుంచి తయారైంది, ఏ పద్ధతిలో తయారు చేశారు అనే రెండు అంశాలను పరిశీలించాలి. అత్యుత్తమమైన నెయ్యి ఏదని అడిగితే ఇంట్లో తయారు చేసుకునే నెయ్యికే ప్రాధాన్యత ఇవ్వాలని నిపుణులు చెబుతున్నారు. సంప్రదాయ పద్ధతిలో ముందుగా పాలను పెరుగుగా మార్చి, ఆ పెరుగును చేతితో చిలికి తెల్ల వెన్నను తీస్తారు. ఆ వెన్నను తక్కువ మంటపై నెమ్మదిగా వేడి చేస్తే నెయ్యి తయారవుతుంది. ఈ విధానాన్ని నెయ్యి తయారీలో అత్యుత్తమ ప్రమాణంగా పరిగణించవచ్చని చెబుతున్నారు. అయితే ప్రస్తుత జీవనశైలిలో చాలామందికి ఇంట్లో నెయ్యి తయారు చేసుకునేంత సమయం లేకపోవడం కూడా వాస్తవమే. అందువల్ల ప్యాక్ చేసిన నెయ్యిని కొనుగోలు చేసేవారు ముందుగా అది ఎ2 ఆవు నెయ్యి కాదా అనేది పరిశీలించాలి. ఎ2 అనేది పాలలో ఉండే బీటా-కేసిన్ అనే ప్రొటీన్‌కు సంబంధించిన ఒక ప్రత్యేక రకం. సాధారణ పాలలో ఎ1, ఎ2 అనే రెండు రకాల బీటా-కేసిన్ ప్రొటీన్లు ఉంటాయి. ఎ2 నెయ్యి మాత్రం ఎ2 ప్రొటీన్ మాత్రమే ఉత్పత్తి చేసే ఆవుల పాల నుంచి తయారవుతుంది. పాల ఉత్పత్తులను తీసుకున్నప్పుడు స్వల్పంగా ఇబ్బంది పడేవారికి ఎ2 నెయ్యి జీర్ణశయంపై తేలికగా ఉంటుంది.

తయారీ విధానం కూడా ముఖ్యమే..

నెయ్యి కొనేటప్పుడు చూడాల్సిన మరో ముఖ్యమైన అంశం దాని తయారీ విధానం. ప్యాక్‌పై బిలోనా లేదా కల్చర్డ్ నెయ్యి అని ఉందా, పెరుగుతో తయారు చేశారా, సంప్రదాయ పద్ధతిలో చేతితో చిలికినట్లు తయారీ సంస్థ పేర్కొందా అనే విషయాలను పరిశీలించాలి. బిలోనా పద్ధతి నెయ్యి తయారీలో ఉపయోగించే పురాతన సంప్రదాయ విధానం. అసలైన బిలోనా పద్ధతిలో ఐదు దశలు ఉంటాయి. మొదటి దశలో తాజా ఎ2 పాలను మట్టి లేదా ఇత్తడి పాత్రల్లో నెమ్మదిగా మరిగిస్తారు. పాలను శుద్ధి చేయడంతోపాటు అందులోని పోషకాలను కేంద్రీకరించేందుకు ఈ ప్రక్రియ ఉపయోగపడుతుంది. రెండో దశలో పాలను చల్లార్చి, సహజమైన పులిసే పదార్థాన్ని కలుపుతారు. ఆ తర్వాత రాత్రంతా ఉంచితే మొత్తం పాలు పెరుగుగా మారతాయి. మూడో దశలో ఆ పెరుగును బిలోనా అనే చెక్క కవ్వంతో చేతితో చిలుకుతారు. కవ్వాన్ని ముందుకు, వెనుకకు కదుపుతూ చిలకడం ద్వారా పెరుగు మజ్జిగ, వెన్నగా విడిపోతుంది. నాలుగో దశలో చేతితో చిలికిన వెన్నను పైకి తీసి మజ్జిగ నుంచి వేరు చేస్తారు. వెన్నను కడిగి శుభ్రం చేసి, మిగిలిన మజ్జిగ నుంచి పూర్తిగా వేరు చేస్తారు. ఐదో దశలో ఈ వెన్నను తక్కువ మంటపై నెమ్మదిగా వేడి చేస్తారు. వేడి కారణంగా వెన్నలోని నీరు ఆవిరైపోతుంది. పాలలోని ఘన పదార్థాలు కిందకు చేరతాయి. చివరికి బంగారు రంగులో, మంచి సువాసనతో కూడిన నెయ్యి మిగులుతుంది.మార్కెట్‌లో ఉన్న నెయ్యి ఎలాంటిది అంటే..అయితే మార్కెట్‌లో లభించే చాలా నెయ్యిలు, ఖరీదైన ఎ2 నెయ్యిలు కూడా, సంప్రదాయ బిలోనా పద్ధతిలో కాకుండా నేరుగా పాల మీగడ నుంచి తయారు చేస్తారని నిపుణులు చెబుతున్నారు. ఈ విధానం వేగంగా, తక్కువ ఖర్చుతో పూర్తవుతుంది. అయితే మీగడ నుంచి తయారు చేసిన నెయ్యి తప్పనిసరిగా బాగుండదని దీని అర్థం కాదని, కానీ అది సంప్రదాయ బిలోనా పద్ధతిలో తయారైన నెయ్యితో ఒకేలా ఉండదని వివరిస్తున్నారు. కాబట్టి నెయ్యి కొనుగోలు చేసేటప్పుడు గుర్తు ంచుకోవాల్సిన సులభమైన నియమం ఏమిట ంటే.. ఎ2 అనేది నెయ్యి తయారైన పాల గురించి చెబుతుంది. బిలోనా అనేది నెయ్యి తయారైన విధానం గురించి చెబుతుంది.

# రేవంత్ రెడ్డి పాలనలో ఆటకెక్కిన శాంతిభద్రతలు

■ పోలీస్ స్టేషన్లే అడ్డగా కాంగ్రెస్ గూండాల అరాచకం..

■ రక్షణ కల్పించాల్సిన పీఎస్‌లోనే దాడికి యత్నం..

■ కాంగ్రెస్ కార్యకర్తలా వ్యవహరిస్తే తగిన మూల్యం తప్పదు.

■ పోలీసులను హెచ్చరించిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



పరిగి, సెప్టెంబర్ 16 ( తెలంగాణ డైలి న్యూస్ ) :

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజాస్వామ్యం పూర్తిగా ఖూనీ అవుతోందని, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారిపోయి అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయనడానికి సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఘటనే ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రక్షణ కల్పించాల్సిన పోలీసు స్టేషన్లపైనే అధికార పార్టీ కార్యకర్తలు దాడులకు తెగబడుతుండటం అత్యంత ఆందోళనకరమని, తెలంగాణ గడ్డపై ఎన్నడూ లేనివిధంగా రౌడీరాజ్యం, గుండారాజ్యం తాండవిస్తున్నాయని దీనివల్ల స్పష్టమవుతోందని విమర్శలు వస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీ నాయకులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడటం కాంగ్రెస్ ప్రభుత్వ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా నిలుస్తోంది.బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యక్తిగత సహాయకుడు మహేందర్ రెడ్డి, పీఆర్వో మహేష్‌లు సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న సమయంలో ఈ సంచలన ఘటన చోటుచేసుకుంది. వారు పోలీస్ స్టేషన్ లో ఉన్నారనే సమాచారంతోనే పక్కా పథకం ప్రకారం కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. ఎవరికీ గుర్తుపట్టకుండా ఉండాలనే దుర్బుద్ధితో ముఖాలకు మాస్కులు ధరించి మరీ కాంగ్రెస్ కార్యకర్తలు స్టేషన్‌లోకి ప్రవేశించారు. దాదాపు పదిహేను మందికి పైగా కాంగ్రెస్ కార్యకర్తలు మూకుమ్మడిగా పోలీస్ స్టేషన్‌పైకి దూసుకొచ్చి దాడికి యత్నించడం తీవ్ర కలకలం సృష్టించింది. పోలీసుల ముందే, వారి కనుసన్నల్లోనే ఈ దాడి జరగడం చూస్తుంటే పోలీసు వ్యవస్థ ఎంతలా నిర్వీర్యమైపోయిందో అర్థం చేసుకోవచ్చని విపక్షాలు మండిపడుతున్నాయి.అయితే, అక్క డే అప్రమత్తంగా ఉన్న బీఆర్ఎస్ లీగల్ సెల్ లాయర్లు ఏమాత్రం భయపడ కుండా ధైర్యంగా ఎదురు తిరిగారు. బీఆర్ఎస్ లాయర్ల గట్టిగా ప్రతిఘటించడంతో చేసేది లేక ఆ కాంగ్రెస్ మూకలు తోకముడిచి అక్కడి నుంచి పారిపోయారు. ఈ దుశ్చర్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ఎంతటి అరాచక పాలనసాగుతుందో మరోసారి బట్టబయలు చేసింది. ఈ దాడి ప్రయత్నాన్ని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసుల తీరుపై ఆయన మీడియా ముఖంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిప్పులు చెరిగారు. ?ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలా కాకుండా, నిబద్ధత గల పోలీసులుగా వ్యవహరించాలని హితవు పలికారు. ఖాకీ యూనిఫాం వేసుకున్న కొంతమంది అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారి పనిచేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ కార్యకర్తల కంటే ఎక్కువ అధికార పార్టీ తొత్తులుగా పోలీసులు వ్యవహరిస్తున్నారంటూ ఆయన తీవ్ర ఆరోపణలు గుప్పించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులే అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ ప్రతిఎక్షాలపై దాడులు చేయిస్తున్నారని మండపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అటకెక్కిందని, ప్రశ్నించే గొంతుకలను అణచివేయడానికి ఈ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. రాత్రి పూట పోలీస్ స్టేషన్లలోకి మాస్కులు వేసుకొని చొరబడి దాడులు చేసే సంస్కృతిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో తెచ్చిపెట్టిందని ఆయన ఆరోపించారు. ఇలాంటి అరాచక చర్యలను బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లిస్తామని హెచ్చరించారు. పోలీసుల వైఫల్యం వల్లే నేడు నేరుగా స్టేషన్లలోనే దాడులు చేసేంత ధైర్యం కాంగ్రెస్ కార్యకర్తలకు వస్తోందని మండిపడ్డారు. ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర నిరసనలు, ఆందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. అసలు పోలీస్ స్టేషన్లలోనే రక్షణ లేకపోతే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రజలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం అసాంఘిక శక్తులకు, రౌడీలకు అడ్డగా మారిందనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.తక్షణమే సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌పై దాడికి యత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించి కఠినంగా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. పోలీసుల తీరు ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కొప్పుల మహేష్ రెడ్డి తేల్చిచెప్పారు. ప్రభుత్వ పెద్దల అండదండలు ఉన్నందువల్లే కాంగ్రెస్ కార్యకర్తలు ఇంతగా రెచ్చిపోయి దాడులకు పాల్పడుతున్నారని, పోలీసు శాఖ స్వతంత్రంగా పనిచేయకుండా అధికార పార్టీ నాయకులు తీవ్రంగా ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు.స్టేషన్లలోనే ఇలాంటి ఘటనలు జరుగుతుంటే ఇక సామాన్య ప్రజల భద్రతకు గ్యారంటీ ఎక్కడుంటుందని ప్రశ్నించారు.
కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు అంతులేకుండా పోతోందని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ప్రతిపక్ష గొంతును నొక్కేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పోలీసులను పావులా వాడకుంటోందని ఆరోపించారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసుల ఈ పక్షపాత వైఖరిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఎండగడుతోంది. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి కాంగ్రెస్ నాయకులు చేస్తున్న పనులకు ప్రజలే త్వరలో తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ అంటేనే కష్టాలు కరెంటు కోతలు

■ కరెంటు కోతలపై భగ్గుమన్న బీఆర్ఎస్..

■ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం



గండిడ్, సెప్టెంబర్ 16 ( తెలంగాణ డైలి న్యూస్ ) :

విద్యుత్ కోతలపై బీఆర్ఎస్ ధర్నా... కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం, ?రైతులకు వెంటనే 24 గంటల నిరంతర విద్యుత్ అందించాలని బీఆర్ఎస్ డిమాండ్, ?గండిడ్ మండలం సల్కర్‌పేట్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. విద్యుత్ కోతలను వెంటనే అరికట్టి రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడు తూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయి లో మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో రైతులకు నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్ సజావుగా అందేదని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తరచూ విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయాల కారణంగా ఎండిపో తున్న పంటలకు నీరు అందక అన్నదాతలు భారీగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి కరెంటు కష్టాలు కొనితెచ్చుకు న్నాం" అంటూ రైతులు తీవ్రంగా మదనపడుతున్నారని నాయకులు తెలిపారు.

ఎన్నికల సమయంలో 24 గంటల విద్యుత్ ఇస్తామని గొప్పలు చెప్పు కున్న కాంగ్రెస్ ప్రభుత్వం, కనీసం వ్యవసా యానికి అత్యవసరమైన సమయంలో కూడా నిరంతర విద్యుత్ ఇవ్వలేకపోవడం చేతకాని తనానికి నిదర్శనమని విమర్శించా రు.?ప్రభు త్వం లోని సమన్వయ లోపం, విధానపరమైన గందరగోళం కారణంగానే ఈ విద్యుత్ సంక్షోభం తలెత్తిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. తక్షణమే రైతుల సమస్యలను పరిష్కరించి, వ్యవసాయానికి ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటల విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గండేడ్ మండలాల బీఆఎస్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టుల్లో కేసులొద్దు.. రాజీ మార్గమే ఉత్తమం



: పోలీసు శాఖలో డీఎస్పీల పదోన్నతుల విషయంలో నెలకొన్న సమస్యకు పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటానని డీజీపీ సీవీ ఆనంద్ మంగళవారం అన్నారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డితో స్వయంగా మాట్లాడతానన్నారు. వరంగల్ జోన్, హైదరాబాద్ సిటీ పరిధిలోని డీఎస్పీలు సహకరిస్తే 37మందికి వెంటనే పదోన్నతి, పోస్టింగ్‌లు లభిస్తాయని ఆయన వివరించారు. తర్వాత దశల వారీగా మిగతావారికి పదోన్నతులు లభిస్తాయని హమీ ఇచ్చారు. కోర్టు కేసుల కారణంగా పదోన్నతుల ప్రక్రియకు ఆటంకం ఏర్పడుతోందని, కేసులు వేసి నష్టపోవద్దని డీఎస్పీలకు సూచించారు. 1991లో పోలీసు శాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్లుగా చేరిన వారిలో వరంగల్ జోన్ వారి కన్నా హైదరాబాద్ జోన్‌లో వారికి పదోన్నతులు త్వరగా లభించాయి. హైదరాబాద్ జోన్‌లో పోలీసు వ్యవస్థ విస్తరించిన క్రమంలో సైబరాబాద్, మల్కాజిగిరి, తాజాగా ఫ్యూచర్ సిటీ వంటి కమిషనరేట్ల ఏర్పాటుతో అనేక పోలీసు స్టేషన్లు అప్‌గ్రేడ్ అయ్యాయి.

దీంతో ఇన్ స్పెక్టర్ స్థాయి పోస్టులు భారీగా పెరిగాయి.

ఈ క్రమంలో హైదరాబాద్ జోన్ సబ్ ఇన్‌స్పెక్టర్లలో చాలామంది ఇతర జోన్లతో పోలిస్తే ముందుగా ఇన్‌స్పెక్టర్ పదోన్నతులు పొందారు. ఇదే నోషనల్ సీనియారిటీ తర్వాతి దశల్లో కొనసాగడంతో డీఎస్పీ స్థాయి ప్రమోషన్ల సమయంలో వరంగల్, హైదరాబాద్ జోన్ల మధ్య వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలోనే సీవీ ఆనంద్ చొరవ తీసుకుని ఈ సమస్యపై సమావేశాన్ని నిర్వహించారు. అందులో తాజా ప్రతిపాదన చేయగా.. హైదరాబాద్ జోన్ అధికారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

## పనస గింజల్లో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి

# మరి షుగర్ పేషెంట్‌లు తినొచ్చా



పనసపండు అంటే చాలామందికి ఇష్టమే ఉంటుంది. దాని తియ్యటి రుచి, ప్రత్యేకమైన వాసన ఎంతో ఆకట్టుకుంటాయి. అయితే పనసపండు తిన్న తర్వాత కొంతమంది గింజలను పడేస్తుంటారు. కానీ పనస గింజల్లో కూడా ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిలో ప్రొటీన్, ఫైబర్, ఒమేగా-3, ఒమేగా-6 వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ ఏ, సీ, ఈ, బీ విటమిన్‌లు, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, జింక్ వంటి పోషకాలు ఉంటాయి. ఆరోగ్య నిపుణుల ప్రకారం.. పనస గింజల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. దాంతో మలబద్ధకం సమస్య తొలగిపోతుంది.పనస గింజల్లో ఫైబర్ ఎక్కువగా ఉండటంవల్ల కడుపు ఎక్కువసేపు నిండుగా ఉన్న భావన కలుగుతుంది. దాంతో తరచుగా తినాలనే కోరిక తగ్గి, బరువు నియంత్రణకు కొంత సహాయపడుతుంది. పనస గింజల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ఇందులోని మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు గుండె ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు. అలాగే పనస గింజల్లో ఐరన్ కూడా ఉంటుంది. ఇది శరీరంలో ఎర్ర రక్త కణాల తయారీకి అవసరం. విటమిన్ సీ, యాంటీ ఆక్సిడెంట్లు చర్మం, జుట్టు ఆరోగ్యానికి కూడా ఉపయోగపడవచ్చు.మధుమేహం ఉన్నవారు పనస గింజలను ఉడికించి లేదా తక్కువ నూనెతో వండుకుని పరిమితంగా తీసుకోవచ్చు. వీటిలో ఉండే ఫైబర్ ఆహారం జీర్ణమయ్యే వేగాన్ని నెమ్మదించడంలో సహాయపడుతుంది. దాంతో భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్థాయి ఒక్కసారిగా పెరగకుండా ఉండేందుకు కొంత ఉపయోగపడవచ్చు. అయితే పనస గింజలు మధుమేహాన్ని నయం చేస్తాయని లేదా రక్తంలో చక్కెర స్థాయిని కచ్చితంగా నియంత్రిస్తాయని చెప్పలేం. మధుమేహం ఉన్నవారు తమ ఆహారంలో వీటిని చేర్చుకునే ముందు, ముఖ్యంగా మందులు వాడుతున్నట్లయితే, వైద్యుల లేదా డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది.

## షుగర్ స్థాయిలు అమాంతం పెరగకుండా

### ఉండాలంటే భోజనాన్ని ఈ క్రమంలో తీసుకోవాలి




భోజనం చేసిన తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగడం కొందరిలో ఆకలి, అలసట, నిద్రమత్తు వంటి సమస్యలకు కారణం అవుతుంది. మధుమేహం ఉన్నవారికే కాకుండా, సాధారణంగా ఆరోగ్యంగా ఉన్నవారిలోనూ భోజనం తర్వాత రక్తంలో చక్కెరలో వచ్చే మార్పులు రోజువారీ శక్తి స్థాయిలు, ఆకలిపై ప్రభావం చూపుతాయి. అయితే మనం ఏ ఆహారం తీసుకుంటు న్నామనే దానితో పాటు, దాన్ని ఏ క్రమంలో తీసుకుంటున్నామన్నది కూడా రక్తంలో చక్కెర పెరుగుదలపై ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. కార్బొహైడ్రేట్లు ఎక్కువగా ఉండే లేదా త్వరగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకున్నప్పుడు రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. దీనికి ప్రతిస్పందనగా శరీరం ఇన్సులిన్‌ను విడుదల చేస్తుంది. రక్తంలో ఉన్న చక్కెరను కణాల్లోకి చేరేలా చేయడంలో ఇన్సులిన్ సహాయపడుతుంది. అయితే భోజనం తర్వాత రక్తంలో చక్కెర ఎంత మేరకు, ఎంత వేగంగా పెరుగుతుందనేది వ్యక్తిని బట్టి మారుతుంది. ఒకే రకమైన కార్బొహైడ్రేట్‌లను తీసుకున్నా, దానితో పాటు తీసుకునే ఇతర ఆహార పదార్థాలు కూడా ఈ మార్పులపై ప్రభావం చూపుతాయి.

గ్లైసెమిక్ సూచిక ఎక్కువగా ఉంటే..

గ్లైసెమిక్ సూచిక ఎక్కువగా ఉన్న ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర వేగంగా పెరిగి, ఆ తర్వాత తగ్గే పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో భోజనం చేసిన కొద్దిసేపటికే మళ్లీ ఆకలి వేయడం, తీపి లేదా ఇతర ఆహారాలపై కోరిక కలగడం, అలసట లేదా నిద్రమత్తు వంటి అనుభూతులు కొందరిలో కనిపించే వీలు ఉంటుంది. శరీరం తరచూ పెద్ద మొత్తంలో ఇన్సులిన్‌ను విడుదల చేయాల్సిన పరిస్థితి కొనసాగితే కాలక్రమేణా ఇన్సులిన్ నిరోధకత అభివృద్ధి చెందే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరి స్తున్నారు. అయితే మధుమేహం అంటే సంక్లిష్టమైన ఆరోగ్య సమస్య అని, దానికి కేవలం భోజనం తర్వాత రక్తంలో చక్కెర ఒక్కసారిగా పెరగడమే కారణం కాదని గుర్తుంచుకోవాలి. భోజనం చేసే క్రమంలో కొన్ని మార్పులు చేయడం ద్వారా రక్తంలో చక్కెర పెరుగుదలను కొంతవరకు నియంత్రించవచ్చని సూచిస్తున్నారు. ముందుగా పీచు పదార్థాలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం ఇందులో మొదటి దశ. ముఖ్యంగా ఆకుకూరలు, ఇతర పీచు అధికంగా ఉండే కూరగాయలను భోజనం ప్రారంభంలో తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

ప్రోటీన్లు, కొవ్వులను ఎప్పుడు తినాలి..

ఆ తర్వాత ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులను భోజనంలో భాగంగా చేర్చడం వల్ల కార్బొహైడ్రేట్లు శరీరంలోకి చేరే విధానంపై ప్రభావం చూపుతాయి. చివరిగా బియ్యం, చపాతీ వంటి పిండి పదార్థాలు లేదా చక్కెరలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని సూచిస్తున్నారు. అంటే ముందుగా పీచు పదార్థాలు, ఆ తర్వాత ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, చివరగా పిండి పదార్థాలు, చక్కెరలు తీసుకోవడం ఈ భోజన క్రమంలోని ప్రధాన ఉద్దేశం. అలాగే సాధ్యమైనంత వరకు పీచు అధికంగా ఉండే, తక్కువగా ప్రాసెస్ చేసిన ఆహారాలను ఎంచుకోవడం మంచిది. కార్బొహైడ్రేట్లను ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులతో కలిపి తీసుకోవడం, శుద్ధి చేసిన చక్కెరలు, అధికంగా ప్రాసెస్ చేసిన కార్బొహైడ్రేట్లను తగ్గించడం కూడా రక్తంలో చక్కెర నియంత్రణకు తోడ్పడుతాయి. అయితే కేవలం ఆహారాన్ని తీసుకునే క్రమాన్ని మార్చడం ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చని భావించకూడదు. మధుమేహం లేదా మధుమేహానికి ముందు దశలో ఉన్నవారికి మొత్తం ఆహారపు అలవాట్లు, శారీరక చురుకుదనం, మందులు, ఇతర ఆరోగ్య పరిస్థితులు కూడా ముఖ్యమే. అం దువల్ల భోజనం చేసే క్రమాన్ని ఒక ఆరోగ్యకరమైన అలవాటుగా పాటించవచ్చు కానీ వైద్యులు సూచించిన చికిత్సకు ఇది ప్రత్యా మ్నాయం కాదని నిపుణులు సూచిస్తున్నారు.

# పక్కాగా భూముల వివరాల సేకరణ



క్షేత్రస్థాయిలో భూముల వివరాలను పక్కాగా సేకరించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామంలో భూముల రీసర్వేపై మంగళవారం నిర్వహించిన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్ మాట్లాడుతూ భూ వివాదాలను పరిష్కరించేందుకు ప్రభుత్వం భూముల రీసర్వేను చేపట్టిందన్నారు. గ్రామాల్లో సర్వే చేసే ముందు జీపీలు, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా సర్వే నంబర్ల భూముల సమాచారాన్ని రైతులకు అందించాలని అధికారులకు సూచించారు. గ్రామ సరిహద్దుల రీసర్వే, ఇతర అంశాలను తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సర్వేను పారదర్శకంగా చేపట్టి వివరాలను నమోదు చేయాలని అన్నారు. ఎలాంటి అపోహలకు తావివ్వకుండా రైతులు పూర్తి స్థాయిలో సహకరించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్ కోరారు. సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఏడీ శ్రీనివాస్, తహసీల్దార్ దివ్యజ్యోతి, సర్పంచ్ ప్రమీల, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# మోమిన్‌పేట్ తహశీల్దార్ కార్యాలయంలో తీవ్ర నిర్లక్ష్యం

- మూడు నెలలుగా నిలిచిపోయిన డెత్ సర్టిఫికేట్ ఫైల్..
- ఆర్డీవో కార్యాలయానికి చేరని ఫైల్..
- కన్నీటి పర్యంతమవుతున్న బాధితులు..
- ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి




**మోమిన్‌పేట్, సెప్టెంబర్ 16 ( తెలంగాణ డైలీ న్యూస్ )** : ప్రభుత్వ కార్యాల యాలు ప్రజలకు సేవ చేయడానికి, వారి సమస్యలను పరిష్కరిం చడానికి ఏర్పాటు చేశారు. కానీ, అక్కడి సిబ్బంది మాత్రం తమ బాధ్యతలను విస్మ రించి, సామాన్యులను ముప్పతిప్పలు పెడు తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, బాధ్యత రాహిత్య ధోరణికి వికారాబాద్ జిల్లా మోమి న్‌పేట్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నిలువెత్తు రూపంగా మారుతో ంది. న్యాయం చేయాల్సిన అధికారులే నిబం ధనలను గాలికొదిలేసి, పేద ప్రజల కష్టాలతో చెలగాటమాడుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే.. మోమిన్‌పేట్ మండలం చక్రంపల్లి గ్రామానికి చెందిన సత్యమ్మ అనే మహిళ సుమారు నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించారు. అయితే, కుటుంబ అవసరాల నిమిత్తం, పలు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడానికి ఆమె కుమారుడైన ప్రకాష్‌కు తన తల్లి మరణ ధ్రువీకరణ పత్రం అత్యవ సరంగా కావాల్సి వచ్చింది. దీనికోసం ప్రకాష్ అన్ని నిబంధనలను పాటించి, మూడు నెలల క్రితం ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వానికి చెల్లించ వలసిన రుసుమును చెల్లించి చలానా రసీదు పొందారు. ఆ తర్వాత తన తల్లి మరణ ధ్రువీకరణ పత్రం నమోదు ప్రక్రియను పూర్తి చేయడానికి అన్ని పత్రాలతో కూడిన దరఖా స్తును మోమిన్‌పేట్ తహశీల్దార్ కార్యాల యంలో సమర్పించారు.

**అధికారుల జాప్యం.. ఆర్డీవో కార్యాలయానికి చేరని ఫైల్..**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. గ్రామాల్లో సంభవించే మరణాలకు సంబంధించి వచ్చే దరఖాస్తులను స్థానిక తహశీల్దార్ కార్యా లయం పరిశీలించి, తదుపరి ఆమోదం కోసం ఆ ఫైల్‌ను ఆర్డీవో కార్యాలయానికి ఆన్‌లైన్ ద్వారా ఫార్వర్డ్ చేయాల్సి ఉంటుంది. ?కానీ, మోమిన్‌పేట్ తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది మాత్రం ఈ నిబంధనను పూర్తిగా గాలికి వదిలేశారు. దరఖాస్తు వచ్చి మూడు నెలలు గడుస్తున్నా, ఆ ఫైల్‌ను కనీసం తెరిచి చూడకుండా, ముందుకు కదపకుండా తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. సిబ్బంది ఉద్దేశపూర్వక తాత్సారం కారణంగానే ఆ ఫైల్ ఇప్పటికీ తహశీల్దార్ లాగిన్లోనే నిలిచిపో యింది.

**ప్రతిరోజూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు..**

ధ్రువీకరణ పత్రం ఎప్పుడు వస్తుందోనని ఆశ తో ఎదురుచూస్తున్న ప్రకాష్, అతని భార్య గత మూడు నెలలుగా మోమిన్‌పేట్ తహశీ ల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగు తున్నారు. రోజువారీ కూలీ పనులకు వెళ్తేనే గానీ పూట గడవని ఆ పేద దంపతులు, పనులను సైతం వదులుకొని రోజువారీ కార్యాలయానికి వచ్చి అధికారులను ప్రతి మలాడుకుంటున్నారు.?కానీ, కార్యాలయం లోని బాధ్యతాయుతమైన కుర్చీలలో కూర్చున్న సిబ్బంది మాత్రం బాధితుల గోడును పట్టించుకోవడం లేదు. “ఈ రోజు వస్తుంది, రేపు వస్తుంది” అంటూ దంపతులను అనవస రంగా తిప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారు.

**?సిబ్బంది బెదిరింపులు.. తీవ్ర ఆరోపణలు..**

నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరిగి విసిగిపోయిన బాధితులు, కార్యాలయానికి వెళ్లి తమ ఫైల్ ఎందుకు ఆగిపోయిందని సిబ్బ దిని నిలదీశారు. తమ దీనస్థితిని వివరించి త్వరగా పని పూర్తి చేయాలని వేడుకున్నారు. అయితే, బాధ్యతాయుతంగా సమాధానం చెప్పాల్సిన సిబ్బంది మరింత తెగింపుతో వ్యవహరించారు. బాధితులపై చిం దులు తొక్కుతూ అత్యంత దురుసుగా ప్రవ ర్తించారు. “మీ ఫైల్ ఎప్పటికీ పంపం.. నువ్వు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో.. మాకు ఎవ రూ ఏమీ చేయలేరు” అంటూ సిబ్బంది బాధి తులను బహిరంగంగా బెదిరింపులకు గురి చేశారు.

**న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు..**

తాము చట్టబద్ధంగా దరఖాస్తు చేసుకున్నా, లంచాలు ఇస్తేనే పనులు జరుగుతాయా లేక ఈ సిబ్బందికి పేదల కష్టాలు పట్టవా అని బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు రావలసిన మరణ ధ్రువీకరణ పత్రాన్ని వెంటనే ఇప్పించాలని, నిర్లక్ష్యంగా వ్యవ హరించి తమను బెదిరింపులకు గురిచేసిన సంబంధిత తహశీల్దార్ కార్యాలయ సిబ్బం దిపై జిల్లా ఉన్నతాధి కారులు కఠినమైన చర్య లు తీసుకోవాలని ప్రకాష్ దంపతులు కన్నీటి పర్యంతమవుతూ డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వాలు మారినా, అధికారుల తీరులో మా త్రం మార్పు రాకపోవడానికి మోమిన్‌పేట్ కార్యాలయంలో జరుగుతున్న ఈ ఘటనే ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోందని స్థాని కులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి, ఈ ఘటనపై సమగ్ర విచా రణ జరిపించి బాధితుడికి తక్షణమే న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## భూపాల పల్లి నూతన సిఐ చెన్నూరి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

**వెంకటాపూర్ రామప్ప మండలం బారాస పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి**



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి 15** భూపాల్ పల్లి నూతన సిఐగా వచ్చిన చెన్నూరి శ్రీనివాస్ గతంలో వెంకటాపూర్ సబ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహించడం జరిగింది. సీఐగా ప్రమోషన్ పొందినందుకు చెన్నూరి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రమణారెడ్డి. ఈ కార్యక్రమంలో నారాయణపూర్ మాజీ సర్పంచ్ భాష వేణి జ్ఞానేందర్ తీగల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 21 నుండి వారాంతపు సంత ప్రారంభం




**(వెంకటాపూర్) ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15**

వెంకటాపూర్ మండల కేంద్రం లో ని గ్రామ పంచాయతీ దగ్గర లో ప్రతి సోమవారం కూరగాయల వారాంతపు సంత జరుగుతుందని గ్రామ సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ అన్నారు.మండల పరిధి లోని రైతులు, వ్యాపారులు, కూరగాయలు,పండ్లు, బట్టలు తీసుకు వచ్చి క్రయ ,వి క్రయాలను చేసుకోవచ్చని సూచించారు. అనంతరం సర్పంచ్ సుగుణ వారాంతపు సంత అంగడి కరపత్రాలను గ్రామస్తుల అందరి తో కలిసి ఆవిష్కరించి, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అన్నవేన రాజు,జిల్లా కాంగ్రెస్ నాయకులు మిలుకురి ఐలయ్య,యన్ యస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు మామిడి శెట్టి కోటి,మండల నాయకులు చెన్నోజు శ్రీను,జంగిలి రవి,గ్రామ కమిటీ అధ్యక్షుడు యస్ కె జాకీర్ ,బి.ఆర్ యస్ నాయకులు పోశాల విరమల్లు,గ్రామస్థులు గంగుల రాజుకుమార్ ,ల్యాగల రాజు ,మాదాసు అజయ్ ,మొగిలి ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాన్ని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

- గ్రామ పంచాయతీ ఆవరణం లో ఘనంగా వినాయక చవితి వేడుకలు
- గ్రామ పంచాయతీ పాలకవర్గం తో కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన బొమ్మకంటి వంశావతి రమేష్





**లక్ష్మీదేవిపేట ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15**

వెంకటాపూర్ మండలం లోని లక్ష్మీదేవిపేట గ్రామ పంచాయతీ లో ఆవరణం లో వినాయక చవితి వేడుకల్లో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ ఈ సందర్భంగా సర్పంచ్ వంశావతి రమేష్ లు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పూజించి, గ్రామ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి, ప్రజలందరికీ సుఖసంతోషా లు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని గణనాథుడిని ప్రార్థించారు.వినాయక చవితి పర్వదినాన్ని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండ తిరుపతి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గాజవేని రమేష్ మాజీ సర్పంచ్ గాజర్ల సరోజన చిర్ర వీరస్వామి గాజర్ల చరణ్ వార్డు సభ్యులు తో పాటు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు

## కత్తితో బెదిరించి రూ.20 వేల డిమాండ్.. రౌడీషీటర్ అరెస్ట్




**- నిందితుడి వద్ద నాలుగు కత్తులు, మొబైల్ ఫోన్ స్వాధీనం**

**హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 15**

అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కత్తితో బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన కేసులో రౌడీషీటర్ సయ్యద్ మహమ్మద్ అలియాస్ చంగో (25)ను అత్తాపూర్ పోలీసులు, రాజేంద్రనగర్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి నాలుగు కత్తులు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 4న రాత్రి సుమారు 8 గంటల సమయంలో నిందితుడు అత్తాపూర్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో నివసించే నూర్ జహాన్ బేగం ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించాడు. ఆమె కుమారుడు అబ్దుల్ రెహమాన్ గొంతుపై కత్తి పెట్టి రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించినట్లు పోలీసులు తెలిపారు.తన కుమారుడిని రక్షించేందుకు నూర్ జహాన్ బేగం ప్రయత్నించగా, ఆమెను కూడా కత్తితో బెదిరించి దుర్భాషలాడుతూ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఘటన సమయంలో అక్కడికి చేరుకున్న ప్రత్యక్ష సాక్షులు నిందితుడిని పట్టుకునేందుకు ప్రయ త్నించగా అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై బాధితురాలు సెప్టెంబర్ 13న అత్తాపూర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. దీంతో క్రైమ్ నంబర్ 997/2026గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు నమోదైన 12 గంటల్లోనే ప్రత్యేక బృందాలు నిందితుడిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.సయ్యద్ మహమ్మద్ అలియాస్ చంగో అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్‌గా ఉన్నాడని, గతంలో ఆస్తి సంబంధిత, శారీరక దాడి, ఎన్డీపీఎస్ తదితర కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. అరెస్ట్ అనంతరం నిం దితుడిని కోర్టులో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.కేసు దర్యాప్తును అత్తా పూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ ఎ. సీతయ్య, ఎస్ఐ నిరంజన్ మహమ్మద్ హుస్సేన్ పర్యవేక్షిస్తున్నారు.

# అసైన్డ్ భూములపై రేవంత్ ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి

**ఢిల్లీ, సెప్టెంబర్ 15 :** తెలంగాణలో 22ఏ నిషేధిత భూముల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో 22ఏపై చర్చ జరుగుతుందని ప్రజలు భావించారని.. కానీ అలా ఎందుకు జరగలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.(మంగళవారం) ఢిల్లీలో మీడియాతో రఘునందన్ రావు మాట్లాడారు. గుడులు, బడులు, దేవస్థానాల భూములు, ప్రభుత్వ భూములు రిజిస్టర్ చేయొద్దని 22 ఏ చట్టం తీసుకువచ్చారని ప్రస్తావించారు. 22ఏపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రిపేర్ కాకుండా అసెంబ్లీకి వచ్చారని విమర్శించారు. 22ఏ గురించి ఎవరు మాట్లాడినా అందరినీ ఒకే గాడిన కట్టడం సరికాదని అన్నారు. తన పార్లమెంట్ పరిధిలోని సింఫనీ హోంలో రిజిస్ట్రేషన్ల సమస్య ఉండటంతో మాట్లాడానని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు మాట్లాడారని బీజేపీ, బీఆర్ఎస్



కలిసిపోయారనీ ఎలా మాట్లాడారని నిలదీశారు.22ఏలో ఉన్నా 47440 ఎకరాలు ఎక్కడ, ఏ ఊరిలో తొలగించారో మంత్రి పొంగులేటి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో 22 ఏ లో చేర్చిన భూమి తొల గించామంటున్న కాంగ్రెస్ 22 ఏ లో చేర్చిన వారిపై ఎందుకు చర్యలు తీసు కోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. 22 ఏ లో కోటి ఎకరాలకు పైగా భూ మి ఉందని.. ఇంత భూమి ఎలా చేర్చారు.. ఎలా తొలగిస్తారో పొంగులేటి సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. పేదలకు అన్యాయం చేసిన అధికారులపై, కలెక్టర్లపై చర్యలు తీసుకున్నారా లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 22 ఏ లో ఉన్న కోటి రెండులక్షల ఎకరాల భూమి ఎప్పటి వరకు తొపొంగులేటి సమాధానం చెప్పాలని డిమాండ్ లగిస్తారో చెప్పాలని పట్టుబట్టారు. తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కమిటి వేసి 22 ఏ భూముల సమస్యను పరిష్కరించాలని కోరారు. భూ భారతి వచ్చిన తర్వాత కూడా తప్పు జరిగిందని పొంగులేటి ఒప్పుకున్నారని అన్నారు. పేద ప్రజలకు అన్యాయం చేసి తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు. ధరణి, భూ భారతి తెచ్చిన రెండు పార్టీలపై ప్రజలకు నమ్మకం లేదని విమర్శించారు. అసైన్డ్ భూములు ఎన్ని ఉన్నాయో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భూ దోపిడీకి అడ్డుకట్ట వేయాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న కేసులపై రాష్ట్ర ప్రభుత్వమే దర్యాప్తు జరపాలని.. ప్రతిదానికి కేంద్రం జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కమిటీలతో కాలయాపన ఉండదని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

# నా ఆరోపణలు అబద్ధమైతే..!: మంత్రికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే సవాల్

**హైదరాబాద్ :**



తెలంగాణ శాసనసభలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. మంత్రి సభను తప్పుదోవ పట్టించారని ఆరోపించిన ఆయన, తాను చెబుతున్నది అబద్ధమని నిరూపిస్తే రాజకీ యాల నుంచే శాశ్వతంగా తప్పుకు ంటానని సంచలన సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, హైదర్ నగర్‌లోని సర్వే నంబర్లు 145, 163 భూముల విషయంలో మంత్రి వాస్తవాలను మరుగుపరిచారని విమర్శించారు. మంత్రి పేర్కొన్నట్లుగా ఆ భూములపై ఏళ్ల తరబడి రిజిస్ట్రేషన్లు నిలిచిపోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఏడాది పాటు రిజిస్ట్రేషన్లు ప్రక్రియ యథాతథంగా కొనసాగిందని ఆయన స్పష్టం చేశారు.ఈ వ్యవహారంపై 22ఏ సెక్షన్ కింద సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని కృష్ణారావు డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తనకు మాట్లాడే అవకాశం కల్పిస్తే, 22ఏకు సంబంధించిన పూర్తి ఆధారాలను సభ ముందు ఉంచి తన వాదనను నిరూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, "నేను చెప్పేది అబద్ధమని తేలితే, రాజకీయ సన్యాసం తీసుకుంటాను" అని ఆయన పునరుద్ఘాటించారు

# శాంత శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసు..




# సుప్రీంలో తెలంగాణ ప్రభుత్వానికి షాక్

**ఢిల్లీ, సెప్టెంబర్ 15:**

శాంత శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ ( వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో షాక్ తగిలింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసుపై సుప్రీంకోర్టులో (మంగళవారం) విచారణ జరిగింది. ఈ కన్‌స్ట్రక్షన్‌కి వ్యతిరేకంగా తెలంగాణ సర్కార్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. రాష్ట్ర హైకోర్టు తీర్పును సకాలంలో సవాలు చేయలేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.తగిన సమ

# మాట తప్పడం, మడమ తిప్పడమే సీఎం రేవంత్ రెడ్డి ట్రేడ్ మార్క్

**హైదరాబాద్, సెప్టెంబర్15:**




ప్రభుత్వ ఉద్యోగులంటే మీ బానిసలు కాదని గుర్తు పెట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి తెలం గాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత స్పష్టం చేశారు. సెప్టెంబర్18వ తేదీలోగా వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆమె అల్టిమేటం ఇచ్చారు. సీఎం స్పందించకుంటే హైదరాబాద్ దిగ్బం ధానికి సిద్ధం కావాలని ఉద్యోగ సంఘాలకు ఆమె పిలుపునిచ్చారు. మీ పోరాటానికి టీఆర్ ఎస్ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగం పల్లిలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై టీఆర్ఎస్ ఏర్పాటు చేసిన సదస్సు లో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. మాట తప్పడం, మడమ తిప్పడమే సీఎం రేవంత్ రెడ్డి ట్రేడ్ మార్క్ అని ఎద్దేవా చేశారు. తమ సమ స్యలు తీర్చాలని అడిగితే ఉద్యోగులు, ఉపాధ్యా యులను బెదిరిస్తున్నరంటూ సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.తెలంగాణ ఉద్యమం సమయంలో ఉపాధ్యాయులంతా కూడా ఉద్యోగం కన్నా ఉద్యమమే ముఖ్యమని పోరాట ం చేశారని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి సర్కార్‌లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రం గా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైన ప్రజలకు మెరుగైన పారదర్శకమైన పాలన అందించాలంటే ఉద్యోగుల సహకారం అవసరమని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం ప్రభుత్వ ఉద్యోగులను చిన్నచూపు చూస్తూ వారిని నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరుతో గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ ఒక్క పథకం కూడా సరిగా అమలు కావటం లేదని తెలిపారు. ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తుండటం కారణంగానే పరిపాలన సజావుగా సాగటం లేదని టీఆర్ఎస్ చీఫ్ వివరించారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులను అభివృద్ధిలో డెవలపర్స్‌గా చూస్తామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులను సంతోష పెట్టేలా, వారిని గౌరవించేలా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. తెలంగాణ జాగృతి గత 20 ఏళ్లుగా ఏ కార్యక్రమం చేసిన సరే దాన్ని ముందుండి నడిపించే ప్రభుత్వ ఉపాధ్యాయులేనని తాను గర్వంగా చెబుతానని పేర్కొన్నారు. 2023 ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అన్ని చేస్తామని మాటిచ్చారని గుర్తు చేశారు.కానీ ఇప్పుడు వారిని పట్టించుకోకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ఉపాధ్యాయుడు, ప్రభుత్వ ఉద్యోగి సంతోషంగా లేరన్నారు. రాష్ట్రంలో 5 లక్షలకు పైగా మాత్రమే పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగులు ఉంటే.. మరో 5 లక్షల మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని వివరించారు. రిటైర్ అయిన ఉద్యోగులు 2 లక్షల వరకు ఉన్నారని గణాంకాలతో సహా కల్వకుంట్ల కవిత తెలిపారు. వారందరికీ భరోసా ఇచ్చేందుకే ఈ మీటింగ్ పెట్టుకున్నామని ఆమె చెప్పారు. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ ఉచితంగా విద్య, వైద్యం అందాలనే ఉన్నత లక్ష్యాన్ని టీఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని కవిత స్పష్టం చేశారు. కానీ ఈ కాంగ్రెస్ సర్కార్ ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.

# కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వే సూపర్ హిట్- 'పర్మినెంట్' సొల్యూషన్‌గా చూస్తున్న జీహెచ్ఎంసీ!

**హైదరాబాద్ :**సాగు, తాగునీటికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కేఆర్ఎంబీ ఆదేశం ఎల్ నినో ప్రభావంతో నీటిని పొదుపుగా వాడాలని తెలుగు రాష్ట్రాలకు సూచన నీటి పంపకాలపై ఏపీ, తెలంగాణ మధ్య మరోసారి భగ్గుమన్న విభేదాలు 66:34 నిష్పత్తిలో నీరు కేటాయిం చాలని కోరుతున్న ఆంధ్రప్రదేశ్ 50:50 వాటా కావాలని డిమాండ్ చేస్తున్న తెలంగాణ ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల్లోని నీటిని అత్యంత పొదుపుగా వినియోగిం చుకోవాలని ఉభయ తెలుగు రాష్ట్రాలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సూచిం చింది. ఉమ్మడి జలాశయాల నుంచి కేవలం విద్యుదుత్పత్తి కోసం నీటిని విడుదల చేయడం సాధ్యపడదని స్పష్టం చేసింది. తాగునీటికి ప్రథమ, సాగునీటికి ద్వితీయ ప్రాధాన్యం ఇచ్చిన తర్వాతే మిగిలిన అవసరాలను పరిగణనలోకి



తీసుకోవాలని బోర్డు తేల్చి చెప్పింది.ఈ మేరకు సెప్టెంబరు 4న కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీశ్ కంబోజ్ నేతృత్వంలో జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశ మినిట్స్‌ను బోర్డు ఇరు రాష్ట్రాలకు పంపింది. 2026 సెప్టెంబరు నుంచి 2027 ఆగస్టు వరకు సాగునీటి కేటాయింపుల పై ఈ సమావేశంలో ఏకాభిప్రాయం కుదరరా స్ట్రాలకు పంపింది. 2026 సెప్టెంబరు నుంచి లేదు. ఈ అంశాన్ని త్వరలో జరగనున్న 21వ కేఆర్ఎంబీ పూర్తి స్థాయి సమావేశంలో చర్చించను న్నాం. అయితే, ఈ సమావేశ మినిట్స్‌లో వాస్తవాలను పొందుపరచలేదని, వాటిని తాము అంగీకరిం చడం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ రమేశ్ బాబు కేఆర్ఎంబీ ఛైర్మన్‌కు లేఖ రాశారు. మరో వైపు, తమ రాష్ట్రంలో తాగునీటి సరఫరా, చెరువుల నింపడం కోసం వచ్చే ఏడాది ఆగస్టు వరకు 104 టీఎంసీల నీరు అవసరమని ఆంధ్రప్రదేశ్ ఈఎన్‌సీ బోర్డుకు విన్నవించారు. సెప్టెంబరు 3 నాటి నీటి నిల్వల ప్రకారం 66:34 నిష్ప త్తిలో తమ వాటాకు రావాల్సిన 97.41 టీఎంసీలను తక్షణమే విడుదల చేయా లని కోరారు.దీనికి భిన్నంగా, నీటి పంపిణీ 50:50 ప్రాతిపదికన జరగాలని తెలంగాణ ఈఎన్‌సీ డిమాండ్ చేస్తున్నా రు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని షెడ్యూల్ 12 ప్రకారమే నీటి వినియోగ ప్రాధాన్యతలను నిర్దేశించినట్లు బోర్డు స్పష్టం చేసింది.

# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీ.. 20 మందికి తీవ్ర గాయాలు



**హైదరాబాద్ :**ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు ను లారీ ఢీకొట్టిన ఘటన హైదరాబాద్ శివార్లలోని హయత్‌నగర్ ఏరియాలో జరిగింది. హయత్‌నగర్ ఏరియాలోని కుంట్లూరు సమీపం లో ఈ ప్రమదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 20 మందికి తీవ్ర గాయాలయ్యా యి. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకునే లోపే స్థానికులు.. తీవ్రంగా గాయపడిన 20 మంది ప్రయాణికులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు.

# కేసీఆర్ ఫాంహౌస్ వద్ద శుద్ధి ఘటన - ఏడుగురిని అరెస్టు చేసిన పోలీసులు




**సిద్దిపేట జిల్లా :**ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్ వద్ద పసుపు నీటితో శుద్ధి చేసిన అంశంపై పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. అందులో వరదరాజపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ప్రవీణ్ సైతం ఉన్నారు. పసుపు నీళ్లు చల్లి శుద్ధి చేయడం పట్ల దళిత సంఘాల నేతలు, కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ ఏసీపీతో పాటు మర్కుక్ పోలీస్ స్టేషన్‌లోనూ 5 ఫిర్యాదులు చేశారు. దీనిపై ముమ్మర విచారణ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించడంతో సవాలుగా తీసుకున్న పోలీసులు, సోమవారం ఏడుగురిని అరెస్టు చేశారు.సెల్ ఫోన్ సిగ్నల్స్? ట్రాకింగ్ ద్వారావీరంతా ఆంధ్రప్రదేశ్? రాష్ట్రం విజయవాడలోని ఓ లాడ్జిలో ఉండగా పట్టుకున్నట్లుగా తెలుస్తోంది. వీరి ఆచూకీని సెల్ ఫోన్ సిగ్నల్స్? ట్రాకింగ్ ద్వారా కనిపెట్టినట్లు సమాచారం. లాడ్జిలో ఏడుగురు వ్యక్తులు ఉండగా, వారిలో ఒకరు తన మొబైల్ ఫోన్ ఆన్ చేయడంతోనే పోలీసులు వీరు ఉన్న ప్రాంతాన్ని గుర్తించారు. అక్కడ వీరిని అదుపులోకి తీసుకొని గజ్వేల్?కు తరలించి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. అనంతరం పోలీసులు నిందితులను అక్కడి నుంచి సిద్దిపేట జైలుకు తరలించారు.బెయిల్? ఇప్పించే ప్రయత్నాల్లో బీఆర్?ఎస్? లీగల్ సెల్‌ఈ ఘటనలో మొత్తం 9 మందికి పైగా కేసు నమోదు కాగా, వరదరాజ్‌పూర్ మాజీ సర్పంచ్ ప్రవీణ్, భాను, మల్లేశం, ఐలయ్య, ఆర్కల రాజు, అమరేందర్, కొడారి రాజులను పోలీసులు అరెస్టు చేశారు. మరో ఇద్దరు బాలమును, కనకయ్యలు దొరకాల్సి ఉంది. బీఆర్?ఎస్ లీగల్ సెల్ వీరందరికీ బెయిల్ కోసం యత్నిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# తెలంగాణ సమాజానికి, దళితులకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలి:

**హైదరాబాద్, సెప్టెంబర్ 15:**



మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. 'కేటీఆర్ కంటే ఎక్కువ తిట్లు తిట్టగలం.. కానీ తల్లిదండ్రులు మాకు విజ్ఞత నేర్పించారు. కేటీఆర్ ప్రవర్తనను చూసి సిగ్గనిపిస్తోంది. ఒక కులానికి మచ్చ తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన చేసిన తప్పుకు కులం అంతా తల దించుకుంటోంది' అంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ దళిత వ్యతిరేక పార్టీగా తయారైందని విమర్శించారు. అసెంబ్లీ ప్రాంగణంలో కేటీఆర్ పీఏ, పీఆర్వో ప్రవర్తన అత్యంత దారుణంగా ఉందన్నారు.స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు ఎలాంటి భాష ఉపయోగించారో.. కేటీఆర్ పీఏ, పీఆర్వో కూడా అలాగే మాట్లాడారని వెంకట్ మండిపడ్డారు. ఇంకా తామే అధికారంలో ఉన్నామని.. కేటీఆర్ రాష్ట్రానికి యువరాజు అన్నట్లుగా వీళ్ల తీరు ఉందంటూ ఫైర్ అయ్యారు. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో దాడి జరిగిందని కేటీఆర్, హరీశ్ రావు నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారన్నారు. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్ పీఏ, పీఆర్వోపై ఎలాంటి దాడి జరగలేదని పోలీసు ఉన్నతాధికారులు తేల్చి చెప్పారని తెలిపారు. గణేశ్ మండపం డీజే అనుమతి కోసమే కొందరు యువకులు పోలీస్ స్టేషన్‌కు వచ్చారని చెప్పారు. కేటీఆర్ పీఏ, పీఆర్వోల గురించి ఎవరికీ తెలియదన్నారు.తాతా మధుతో పాటు చివరకు కేటీఆర్ పీఏ, పీఆర్వోలు కూడా పోలీసులను దూషిస్తున్నారంటే వాళ్ల ప్రవర్తనను అర్థం చేసుకోవచ్చని వెంకట్ అన్నారు. పదేళ్లు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ఏనాడూ తాము ఇలాంటి భాష, ఇలాంటి ప్రవర్తన చేయలేదని చెప్పుకొచ్చారు. పోలీసులు తమ డ్యూటీ చేస్తున్నారన్నారు. మీడియాలో కనిపించాలన్న ఆరాటంతోనే బీఆర్ఎస్ నాయకులు హడావుడి చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇందుకోసం ఏ అఘాయిత్యమైనా చేస్తామన్నట్లుగా వారి తీరు ఉందంటూ మండిపడ్డారు. కేటీఆర్ పీఆర్వో పోలీసులపై చెప్పరాని భాషలో దూషణలు చేశారన్నారు. కేటీఆర్ ఇప్పటికైనా ప్రవర్తన మార్చుకోవాలని హితవుపలికారు. తెలంగాణ సమాజానికి, దళితులకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 'నీ పీఏ, పీఆర్వోలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి. లేకుంటే పోలీసులు తమ పని తాము చేసుకుంటూ పోతారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేవారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నా పక్కబెముకలు విరిగిపోయాయి. అయినా ఏనాడూ పోలీసులపై నేను దూషణలు చేయలేదు' అని బల్మూరి వెంకట్ పేర్కొన్నారు.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.